విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 19 మే 2025 పేజీలు : 5 వేల : 2.00


## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తుంది

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు. క్రికెట్ స్టేడియం పనులు త్వరలోనే మొదలు పెడతామని అన్నారు. పట్టణంలోని రైతు బజార్ ను పరిశీలించారు. అనంతరం మానేరు వాగు పక్కన ఉన్న స్థలంను క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం పరిశీలించారు. అనంతరం పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. దీంట్లో భాగంగానే పట్టణంలోని ఐదు ఎకరాల స్థలంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే వేములవాడ నియోజకవర్గంలో కూడా 5 ఎకరాల స్థలంలో స్టేడియం నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. బోయినపల్లి మండలంలో ని ఐదు ఎకరాల స్థలంలో స్టేడియం నిర్మాణం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కోసమే ఈ ప్రభుత్వం ఏర్పడిందని వారి సంక్షేమం కోసం నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎందుకు క్రికెట్ స్టేడియం నిర్మించలేదని ఆయన ప్రశ్నించారు. అలాగే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు కేటీఆర్ మంత్రిగా పనిచేసి వేములవాడ అభివృద్ధి అసలే పట్టించుకోలేదని ఆయన అన్నారు. సిరిసిల్ల వేములవాడ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని అన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయంకు వెళ్లి మాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్డీవో వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెల్మూల స్వరూప, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బొప్ప దేవయ్య, కల్లూరి చందన, ఆడెపు చంద్రకళ, బొద్దుల శ్రీనివాస్,గుడ్లపెల్లి గౌతమ్, శంకర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘోర అగ్ని ప్రమాదం

# విషాద దృశ్యం




హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలోని ఒక ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అయితే ఈ ప్రమాదంలో చిక్కుకున్న ఓ తల్లి తన పిల్లలు రక్షించేందుకు చేసిన చివరి ప్రయత్నం కన్నీళ్లు పెట్టిస్తోంది. మంటలు చెలరేగిన కొద్దిసేపటికే ఆ ఇంట్లోకి వెళ్లిన స్థానికులు చూసిన ఆ విషాద దృశ్యం గురించి వాళ్లు చెబుతుంటే ఎవరికైనా కళ్లు చెమ్మగిల్లడం ఖాయం. ఇంతకీ ఏం జరిగిందంటే మంటలు చెలరేగిన కొద్దిసేపటికే మేం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించాం. ఓ గది ముందు భారీగా మంటలు అంటుకున్నాయి. అయితే ఆ గదిలో ఓ మహిళ తన పిల్లలు రక్షించుకునేందుకు చివరి ప్రయత్నంగా వారిని తన కౌగింట్లోకి తీసుకుంది. కానీ, దురదృష్టవశాత్తు వాళ్లు ఆ మంటల్లో కాలిపోయారు. మంటలు ఆర్పిన తర్వాత ఆ తల్లి, ఆమె కౌగిట్లో పిల్లలు అలాగే చనిపోయి ఉన్నారు. ఆ దృశ్యం చూస్తే కన్నీళ్లు ఆగలేదు అంటూ ప్రత్యక్ష సాక్షి జహీర్ వెల్లడించారు. కాగా ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం విద్యుత్ సమస్య కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం. అంతా నిద్రపోతున్న సమయంలో మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది. అలాగే భవన నిర్మాణ స్వభావం సహాయక చర్యలకు ప్రధాన అడ్డంకిగా మారింది. దుకాణాల వరుస పైన వరుస కిటికీలు ఉన్నాయి. ఈ కిటికీలలో చాలా వరకు రాత్రిపూట ఎయిర్ కండిషనర్లు ఆన్‌లో ఉన్నప్పుడు మూసివేస్తూ ఉంటారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## గ్రేటర్ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక




గ్రేటర్ రోడ్లపై చెత్త కనబడినా, స్ట్రీట్ లైట్లు వెలగకపోయినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్?హెచ్చరించారు. అభివృద్ధి పనులకు కావాల్సిన భూసేకరణ ప్రక్రియను స్పీడప్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన జీహెచ్ఎంసీ హెడ్డాఫీసులో మాన్సూన్ ప్రిపరేషన్, అభివృద్ధి పనులపై సమీక్షించారు. అసంపూర్తి ఎస్ఆర్డీపీ, ఎస్ఎన్?డీపీ పనులను పూర్తిచేయాలని, హెచ్ సిటీ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. టెండర్లు పూర్తయిన వెంటనే పనులు మొదలవ్వాలన్నారు. పూడికతీత, వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద చర్యలను వివరించారు. జవహర్ నగర్ డంప్ యార్డ్ పై భారం పడుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ డంప్ యార్డు ఏర్పాటుకు స్థలాలు అవసరమని శానిటేషన్ అడిషనల్ కమిషనర్ మంత్రిని కోరగా, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు స్థల సేకరణ చర్యలు తీసుకునేలా చూస్తామని మంత్రి వివరించారు. ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. మేయర్ గద్వాల్?విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జోనల్ కమిషనర్లు, సీఈ పాల్గొన్నారు. హైదరాబాద్ లో స్థలాలు లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం సాధ్యం కావట్లేదని, దీంతో డబుల్ బెడ్?రూమ్?ఇండ్లకు ప్రాధాన్యం పెరిగిందని చెప్పారు. అలాగే రూ.5.7 కోట్లతో రహమత్ నగర్ డివిజన్ లోని ఎస్పీఆర్ హిల్స్ లో వాటర్?బోర్డు నిర్మించిన రిజర్వాయర్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఇక 52 బస్తీల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఉండబోవన్నారు. వాటర్?బోర్డు ఈడీ మయాంక్ మిట్టల్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్?చార్జ్ అజారుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమంలో పుష్కర స్నానం

# ఆచరించడానికి పోటెత్తిన భక్తులు




త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించడానికి భక్తులు పోటెత్తారు. సెలవు రోజు కారణంగా భారీగా తరలివచ్చిన భక్తులతో పుష్కర ఘాట్ కిక్కిరిసింది. సరస్వతి పుష్కరాల నేపథ్యంలో కాళేశ్వరానికి భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. వీకెండ్స్, హాలిడేస్ కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలను క్రమబద్ధీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు బైక్ పై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు. శనివారం వేకువజాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకుంటున్నాయి. అర్ధరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలుప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులను పునరుద్ధరించే పనిలో జిల్లా అధికార బాసులు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా అర్ధరాత్రి నుంచి ప్రత్యక్ష్యంగా కలెక్టర్, ఎస్పీలు వాటిని సవరించే పనులను చేపిస్తున్నారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు శనివారం ఉదయమే ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైక్ పై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టించారు. శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉండటంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్న యంత్రాంగం.





| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొడిమ్యాల:మే 18 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2002-2003 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను తలుచుకున్నారు . అనంతరం వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


## పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**చిన్న శంకరంపేటమే 18(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో పెద్దమ్మ దేవాలయ 16వ వార్షికోత్స వేడుకలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తోపాటు నాయకులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ పెద్దమ్మ కృపా కటాక్షాలతో ఈ గ్రామం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి కృపా కటాక్షాలు అందరిపై చూపాలని అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు, తెలంగాణ రాష్ట్రం బాగుండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని రైతులంతా కూడా సంతోషంగా ఉండాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అయ్యోరి లక్ష్మణ్, పూలపల్లి యాదగిరి యాదవ్ చిలుక నాగరాజు, ప్రభాకర్, పడాల శ్రీనివాస్, చంద్రయ్య, రాజశేఖర్, తో పాటు ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వచ్చిన పొగలు నిలిచిన గూడ్స్ రైలు




**చిన్న శంకరంపేట మే 18 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామగుండం నుండి రాయచూరు బొగ్గులోడుతో వెళ్తున్న గూడ్స్ రైలు లో ఆకస్మాత్తుగా పొగలు రావడంతో గూడ్స్ రైలు నిలిపివేసిన సంఘటన చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి రైల్వే స్టేషన్లో చోటుచేసుకుంది, పొగలు వస్తున్న సమాచారం తెలుసుకున్న లోకో పైలట్ సునావత్ కుమార్, అసిస్టెంట్ పైలెట్ ఆంజనేయులు, ట్రైన్ మేనేజర్ శ్రీకాంత్, గూడ్స్ రైలు ను నిలిపివేశారు, స్థానిక స్టేషన్ సూపర్డెంట్ ప్రసన్నకుమార్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మిర్జాపల్లి రైల్వే స్టేషన్లో సంఘటన స్థలానికి చేరుకొని పొగలను ఆర్పివేశారు, గూడ్స్ రైలు రైల్వే విద్యుత్ వైర్ల కింద ఉండడంతో కరెంటు ఎల్సి తీసుకొని పొగను ఆర్పేసేందుకు సుమారు గంటపాటు శ్రమించవలిసి వచ్చింది, అనంతరం లీడింగ్ ఫైర్ మెన్ నరేష్ మాట్లాడుతూ బొగ్గులోడుతో వెళ్తున్న గూడ్స్ రైల్లో పొగలు వస్తున్నాయి అని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని సుమారు గంట పాటు శ్రమించి పొగలను చల్లారపడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నరేష్,లింగం, బాలరాజ్, నరేందర్, పాయింట్స్ మెన్ బహుగున తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , మే 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

అగ్రహారం లోని శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో 31 లక్షలతో ప్రాకార గోడ, సాలహారము, ఆర్చి నిర్మాణానికి భూమి పూజ, హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో 31 లక్షలతో ప్రాకార గోడ(సాలహారము), ఆర్చి నిర్మాణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై భూమి పూజ చేశారు.

## రాష్ట్ర జాతీయ పురస్కారాలు అందుకున్న లింగన్నపేట వాస్తవ్యులు ప్రభాకర్



**గంభీరావుపేట మే 18 మనవార్త ప్రతినిధి.**

సాహిత్య రంగంలో విశేషాకృషి చేస్తున్న కవి రచయిత ఎన్నో రాష్ట్ర జాతీయ పురస్కారాలు అందుకున్న గంభీరావుపేట్ మండలం లింగన్నపేట్ వాస్తవ్యులు తంగళ్ళ పల్లి ప్రభాకర్ మంథనిలో ప్రముఖ కవి చిత్రకారుడు దూడపాక శ్రీధర్ డా. వైరాగ్యం ప్రభాకర్ పోర్ల వేణుగోపాల్ చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్నారు.డేస్ప్రింగ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెచ్ ఫాండెషన్ (యూ స్ ఏ )డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు మంథని వేదికగా ఆదివారం డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు రెండు పుస్తకాలు రచించి తొమ్మిది సంకలనల్లో పాల్గొని విభిన్న కవిరత్నాగా పేరు పొందిన ప్రభాకర్ కి ప్రతిష్టాత్మక డాక్టరేట్ పొందడం పట్ల సాహితీ ప్రియులు, స్నేహితులు, గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా దేవాలయ వార్షికోత్సవం హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**చిన్న శంకరంపేటమే 18(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, అమ్మవారికి బోనాల బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు 16వ వార్షికోత్సవ వేడుకలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు, ఉత్సవాలకు హాజరైన మైనంపల్లి హనుమంతరావుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, పెద్దమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, నూతనంగా ఏర్పాటైన ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు తో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సానా సత్యనారాయణ తో పాటు ఉత్సవాలకు హాజరైన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని, పెద్దమ్మ కృపా కటాక్షాలతో సూరారం గ్రామ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలంతా కూడా సుఖ సంతోషలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, రాజు రెడ్డి, మనోహరాబాద్ మహిపాల్ రెడ్డి, రాజేష్ గుప్తా, చిరంజీవి, మోహన్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, రాజ్ కుమార్ గౌడ్, అక్బర్, రాజాసింగ్, పవన్ గౌడ్, అయ్యోరి లక్ష్మణ్, చిలుక నాగరాజు, ముత్యాలు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో మానేరు,రైతు బజార్,జిల్లా గ్రంథాలయం పరిశీలన



**-వ్యాపారులకు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం..**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్...**

**వేములవాడ , మే 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

సిరిసిల్ల లోని చిరు వ్యాపారులకు/ రైతు బజారులో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఆర్డీఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. రైతులు, కూరగాయల విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా షెడ్లు నిర్మిస్తానమని, కనీస వసతులు కల్పిస్తామని తెలిపారు.జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన సిరిసిల్ల పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో మహాత్మా శ్రీ జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, తదితరులు పరిశీలించారు. స్టేడియం నిర్మాణానికి చర్యలు, సిరిసిల్లలోని క్రికెట్ క్రీడాకారులు, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మానేరు ఆవరణలోని స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ విప్ బ్యాటింగ్ చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బౌలింగ్ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

## శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్న శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్



**వేములవాడ , మే 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలసి అయోధ్యలోని లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ ఆదివారం శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ మరియు గిరిబాబు ఆలయ సిబ్బంది ఉన్నారు.

# జూన్ 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి



**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, పాటిల్ వసంత్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 18 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జాతీయ లోక్ అదాలత్ పై పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం జూన్ 14 వ తారీఖున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలు లో పోలీస్ అధికారులతో, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదుల తో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ,స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు, భార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు పీపీ పీవీడీ లక్ష్మి, ఏ పీపీ లు, పోలీస్ అధికారులు సి. ఐ. డి సి ఆర్. బి, టూ టౌన్ ఎస్ హెచ్ ఓ. టి. రమేష్ కుమార్ జూలూరుపాడు ఎస్ హెచ్ ఓ. ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,సీనియర్ న్యాయవాదులు గాదె రామచంద్ర రెడ్డి, ఎస్వి రామారావు,అంబటి రమేష్,వేముల మధుకర్, కోర్ట్ కానిస్టేబుల్స్, లెజెండ్ ఆఫీసర్లు అబ్దుల్ ఘని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ దాప్యా విజితా రెడ్డి



**మే 18 మన వార్తా ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల మాజీ జెడ్పిటిసి దాప్యా విజితా రెడ్డి మాట్లాడుతూ రేపు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అమ్రాబాద్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో పర్యటిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి ఆలోచన చేసుకోవాలన్న మాజీ జెడ్పిటిసి అన్నారు 19న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలంతో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అన్నారు.ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు వచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారు.తల్లి రుణం తీర్చుకోవడానికి అందరికీ అవకాశం రాదు ఈ గడ్డపై పుట్టిన ప్రాంత వాసిగా మీకు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆకలి చావుల జిల్లాగా వలసల జిల్లాగా ఉన్నటువంటి పాలమూరు జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్నగర్ జిల్లాకు ఆదర్శంగా మార్చుడానికి మీకు అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాంత వాసుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అభివృద్ధి చేసి రుణం తీర్చుకోండి అని అన్నారు అదేవిధంగాజన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణి..



**గంభీరావుపేట మే 18 మన వార్త ప్రతినిధి.**
గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పాడి రైతు జంగం రాజు -బాలమణి ల కుమార్తె శివాని వివాహానికి కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నర్మాల పాలకేంద్రం చెర్మన్ జంగం స్వామి యాదవ్ సభ్యులు కిషన్ ప్రకాష్ శ్రీహరి లింగం శ్రీను నర్సింలు ఆంజనేయులు నర్సింలు గోపాల్ శంకరయ్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం



**మల్యాల. మే 18(మన వార్త ప్రతినిధి)**
శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో మల్యాల కేంద్రానికి చెందిన పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యువతి తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో వివాహానికి అవసరమయ్యే బంగారు మంగళసూత్రం, వెండి మట్టెలు, పట్టుచీరలను ఆదివారం యువతీ తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, బోడ గోవర్ధన్, ప్రభాకర్, రాజ నర్సయ్య, శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## స్వరాష్ట్రాన్ని సాధించిన వాళ్ళం బెదిరింపులకు భయపడం



**-ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాం..**
**-మాజీ చీఫ్ విప్ , మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్..**

**హనుమకొండ మే18(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ రామన్నపేటలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ కార్యాలయాన్ని ఆయన ఆదివారం రోజున ప్రారంభించారు.అనంతరం పార్టీ డివిజన్ అధ్యక్షులు సదాంత్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం నిర్వహించారు.రామన్నపేటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 100 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి దాస్యం వినయ్ భాస్కర్ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ..డివిజన్లో పార్టీ కార్యక్రమం నిర్వహించాలని చూస్తే అడ్డంకులు సృష్టించినా..బెదిరింపులకు గురిచేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులకు ఒకటే చెబుతున్నా రానున్న రోజుల్లో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. 29వ డివిజన్ ప్రజల ఓట్ల తో గెలిచి. ఇక్కడి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వారికి రానున్న రోజుల్లో తగిన బుద్ది చెబుదాం. 2 సార్లు వారికి రాజకీయ భిక్ష పెట్టింది ఇక్కడి ప్రజలే.రానున్న రోజుల్లో ఇక్కడి ప్రజల అభీష్టం మేరకు పని చేసే వారికి బీ ఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తుంది. 29వ డివిజన్లో గత ప్రభుత్వ హయాంలో 27 కోట్ల నిధులతో 344 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 1200 పైగా పెన్షన్లు అందించడం జరిగింది 500 మంది ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి ద్వారా 1,00,016 రూపాయలు అందించడం జరిగింది.దాదాపు 50 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఉద్యమ సమయంలో ప్రజల ఆకాంక్ష మేరకు పని చేశా.తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొట్లాడాను.ఆ తరువాత క్రమంలో ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సెక్రెటరీగా, ప్రభుత్వ చీఫ్ విప్ గా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందే విధంగా కృషి చేశాను ఎన్నికల్లో ఓడినా నేటికీ సైతం ప్రజల కోసం. ప్రజలు తరపున పోరాడుతున్నను తెలంగాణ ప్రజల పక్షాన కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోంది.కాంగ్రెస్ పార్టీ 420 హామీలు,ఆరు గ్యారెంటీలు ఇచ్చి.వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది 16 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది.బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్న ప్రజలను బెదిరించాలని చూస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి దమ్ము ధైర్యం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి.తెలంగాణ ప్రజలు ఎవరు భయపడవద్దు.రానున్నది కేసీఆర్ ,బీఆర్ఎస్ పార్టీయే. ప్రజల ఆకాంక్షల మీరకు పని చేసేదే బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వద్దిరాజు గణేష్,నాయకులు షఫీ, రమేష్,చందు,రాజు,తహసీల్, నాగమణి, లక్ష్మి,రహీం,శ్రీను , రూపేష్.నూతనంగా.పార్టీ లో చేరిన వారు.బుస్సా శేఖర్,శివ కుమార్, రూపేష్,సాయి ప్రశాంత్,ప్రసాద్, రోహిత్,అభిలాష్,శ్యాం కుమార్, విజయ,అనిత,కుమారి రంజిత, రాధమ్మ,రేణుక,పావని,జ్యోతి తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి తండా స్వామి గౌడ్



**-ఎర్రవల్లిలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్...**
**గజ్వేల్ మే 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యువత క్రీడల్లో రాణించాలని తండా స్వామి గౌడ్ అన్నారు, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో ఆదివారం పాములపర్తి క్రికెట్ టీమ్ ,అహమ్మదీపూర్ క్రికెట్ టీమ్ పాల్గొన్నాయి హోరాహోరీగా సాగిన క్రికెట్ పోటీల్లో పాములపర్తి క్రికెట్ టీమ్ గెలుపొందింది, క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకుడు తాండ స్వామి గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరత్వం కలుగుతుందని ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలని,అన్నారు ఎర్రవల్లిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో, స్వామి రవి వెంకటస్వామి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## బ్యాట్ పట్టిన ఎంపీ బౌలింగ్ వేసిన సీఎం సలహాదారు



**హనుమకొండ మే18(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ ఆర్ట్స్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్ లో విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాయిని టీ-10 క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మ్యాచ్?ను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని కాసేపు సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె. ఆర్ నాగరాజు , రాంచందర్‌నాయక్ , మేయర్ గుండు సుధారాణి ,ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ,కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి కౌసల్య కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**నిజాంపేట్, మే 17(మన వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కౌసల్య కాలనీ 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ అధ్యక్షతన ఈ ఆగం రాజు ముదిరాజ్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు లైబ్రరీ బిల్డింగ్,చిల్డ్రన్ పార్క్ లో వాకింగ్ ట్రాక్,బస్తి దావకాన,సిద్ధి వినాయక మండపం పార్క్ ఓపెన్ జిమ్,రోడ్డు ప్యాచ్ వర్క్స్ మరియు విధి దీపాలు గురించి ముఖ్యఅతిథిగా వచ్చిన నియోజవర్గ ఎమ్మెల్యే కె పి వివేకనందకు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె పి వివేకానంద్ మాట్లాడుతూ త్వరలోనే అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ 21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్,ఎన్ఎంసీ మహిళా అధ్యక్షురాలు హరిపిత, డివిజన్ యూత్ అధ్యక్షులు బద్రి , డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత, డివిజన్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య , 16వ డివిజన్ అధ్యక్షులు ఖాదరయ్య, ఎన్ఎంసియూత్ అధ్యక్షులు ప్రవీణ్ , సీనియర్ నాయకులు సతీష్ ,సాంబశివ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కాంతారావు, మరియు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## హిందు ఏక్తా యాత్రను విజయవంతం చేయండి



**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**
**శంకరపట్నం:మే18(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందువుల సంఘటితశక్తి చాటి చెప్పేల నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ప్రాధాన్యత ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. ఈనెల 22 కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కార్యక్రమానికి సంబంధించి ఆదివారం రోజున శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా ఏక్తా యాత్ర ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున హిందువుల సంఘటితశక్తి స్వాభిమానాన్ని చాటేందుకు కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ లో సాంప్రదాయంగా వైభవంగా హిందూ ఏక్తా యాత్రను బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని,కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి యాత్ర ప్రారంభమై,పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు,హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం,యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరుకావాలని కోరారు. శంకరపట్నం మండలం బిజెపి శ్రేణులందరూ హిందూ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి తగిన కృషి చేయాలన్నారు. అనంతరం బిజెపి శ్రేణులు హిందూ ఏక్తా పోస్టర్లను, స్టిక్కర్లను ఆవిష్కరించి పలు వాహనాలకు అతికించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,నాయకులు దొంగల రాములు,జంగ జైపాల్,దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్,రాసమల్ల శ్రీనివాస్,కనుకం సాగర్,బిజిలి సారయ్య,నిమ్మశెట్టి సంపత్,పోతునూరి రాజు,బొజ్జ సాయిప్రాకాష్,వడ్లకొండ రాజేందర్,గూళ్ళ రాజు, అనిల్,దాసారపు తిరుపతి, పొద్దుటూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన కొండగట్టుకు హనుమాన్ స్వాములు



**శంకరపట్నం:మే18(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
హనుమాన్ మాలధారణ స్వీకరించిన స్వాములు మాలవిరమణకు కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి సుమారు 20 మంది మాలదారులు పాదయాత్రగా ఆదివారం బయలుదేరి వెళ్లారు. నెత్తిన ఇరుముడి కట్టుకొని పాదయాత్రగా సాగారు. పాదయాత్రగా కొండగట్టుకు చేరడానికి రెండు నుండి మూడు రోజులు పడుతుందని స్వాములు తెలిపారు. ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా ఒకరోజు ముందు మాలధారణ విరమణ చేయనున్నట్లు వారు తెలిపారు.

## ఎయిడ్స్ డే సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్ఓ అప్పయ్య



**హనుమకొండ మే18(మనవార్త ప్రతినిధి):**అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండ నుండి ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ వరకు కొవ్వొత్తులు వెలిగించి అవగాహన ర్యాలీ అనంతరం సంఘీభావ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ తో మరణించిన వారిని స్మరించుకుంటూ,ప్రజలలో హెచ్ఐవి,ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించడం,అలాగే ఎవరైతే హెచ్ఐవి వ్యాధితో జీవిస్తున్నారో వారికి,వారి కుటుంబ సభ్యులకు సంఘీభావంగా సపోర్టుగా ఉండేందుకు,కోసం ఈ కార్యక్రమం 1983 నుండి నిర్వహిస్తున్నామన్నారు. హెచ్ఐవి అవగాహన,నియంత్రణలో,పునరావాసం లో ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఎస్ఎస్ విభాగం,కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు హెచ్ఐవి , ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిస్తూ స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని, హెచ్ఐవి నిర్ధారణ అయినవారు ఎఆర్టి మందులు క్రమం తప్పకుండా వాడాలని వారికి ఫాలోఅప్ సేవలు అందించాలని సూచించారు. అడిషనల్ డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ టి.మదన్మోహన్రావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ,టీబీ ఆసుపత్రి మరియు సిఎస్సి పరకాల లో ఐసిటిసి సెంటర్లు పనిచేస్తున్నాయని,టెస్టింగ్ మరియు వైద్య శిబిరములు నిర్వహించడం జరుగుతున్నది అన్నారు అలాగే ఐదు స్వచ్ఛంద సంస్థలు హెచ్ఐవి నియంత్రణలో భాగస్వాములుగా పనిచేస్తున్నారన్నారు. 2024-25 లో 55,000 పరీక్షించగా 100 పాజిటివ్ లు నమోదయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ గీతజిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి ఐసీటీసి సూపర్వైజర్,రామకృష్ణ,కమలాకర్ పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం జి ఎం హెచ్ ఆరోగ్య సిబ్బంది,ఐ సి టి సి కౌన్సిలర్లు రాపర్తి సురేష్, రాజేందర్,సంపూర్ణ సురక్ష కేంద్రం బృందం,ఇక్బాల్ భాషల్యాబ్ టెక్నీషియన్లు కరుణా మైత్రి పాజిటివ్ నెట్వర్క్ రవీందర్,మారి విజయ మోహన్ ట్రకర్స్ నవ్య,వర్డ్ గోవర్ధన్,కరునామైతిరి,ఆర్ డి ఎం ఎం ఈశ్వర్,వై ఆర్ జీ కేర్ లింక్ వర్కర్స్ నుండి ముస్తాక్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ,సూపర్వైజర్లు ఆశాలు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ద్వారా అన్ని పత్రికలలో ప్రచురణార్థం సమర్పించనైనది.

## మెళ్ళ రామవ్వ 100వ జయంతి ఘనంగా నిర్వహించిన మేళ్ల కుటుంబం



**గంభీరావుపేట .మే 18 మనవార్త ప్రతినిధి.**
నిర్వహించిన మెళ్ళ కుటుంబం మెళ్ళ కుటుంబ సభ్యులు అందరూ ఒక్కటిగా చేరి, ముద్దుబిడ్డల మాతృమూర్తి మెళ్ళ రామవ్వ శతజయంతి వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. తమ జీవితాన్ని కుటుంబానికి అంకితం చేసిన రామవ్వ ని స్మరించుకుంటూ, ఈ వేడుక ఉదాత్తమైన భావోద్వేగాలతో నిండి సాగింది. ఈ కార్యక్రమాన్ని ఆమె కుమార్తెలు మరియు కుమారులు తాటికాయల రాజవ్వ, మెళ్ళ లక్ష్మి, మెళ్ళ గంగయ్య, ద్యాగ సాయవ్వ, మెళ్ళ సాయిలు, కూర దేవలక్ష్మి, మరియు గంటా దేవలక్ష్మిసమష్టిగా ఏర్పాటు చేశారు. ఆమె మనుమలు, మనవరాళ్లు, కోడళ్లు, అల్లుళ్లు మరియు కుటుంబం మొత్తం సభ్యులు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమం పుష్పాంజలి ఘనతతో ప్రారంభమై, రామవ్వ జీవిత స్మృతులను ప్రదర్శించే పాటలు, నాటకాలు, కథనాలతో సాగింది. కుటుంబ సభ్యుల అనుబంధాన్ని, గుర్తులను ఈ వేడుక చాటిచెప్పింది.మెళ్ళ సాయిలు రామవ్వ మనవడిగా, కుటుంబ సభ్యులందరిని ఉద్దేశించి మాట్లాడారు. ఆయన ఈ సందర్భంగా కుటుంబ ఐక్యత, పారంపర్యం, మరియు పిల్లల సంస్కారాలపై మాట్లాడారు. ఆయన పిల్లల కోసం నిర్వహించిన ఆటల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు అందుకున్నారు.ఇప్పటి రోజుల్లో విభజిత కుటుంబాలు సాధారణంగా మారుతున్న తరుణంలో, ఈ విధంగా కుటుంబం మొత్తం ఒక్కటిగా చేరి, పెద్దలను స్మరించుకుంటూ జరిపిన ఈ కార్యక్రమం ఇతర కుటుంబాలకు ఒక ప్రేరణాత్మక ఉదాహరణగా నిలిచింది. కుటుంబ బంధాలు, విలువలు, సమైక్యత ఎలా ఉండాలన్న దానికి ఇది అద్భుతమైన నమూనాగా నిలిచింది.ఈ వేడుక కేవలం శతజయంతి కాదు అది ఒక కుటుంబ విలువల సంబరంగా, అనుబంధాల పునర్నిర్మాణంగా నిలిచింది.

## వాసవి క్లబ్ ల అధ్యక్షులకు ఘన సన్మానం



**మే 18 మనవార్త ప్రతినిధి.**
వాసవి క్లబ్ ల ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సేవలలో ఆయా క్లబ్ అధ్యక్షుల పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులు అందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వి 108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించారు. ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ పూర్వాధ్యక్షుల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్ బాబు, కల్మచర్ల రమేష్, కల్మచర్ల గోపాల్, కల్వ హరికృష్ణ, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, చిదిరి శ్రీనివాస్, బాదం రాఘవేందర్ లను ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అందించిన సేవలకు సత్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.


## బెల్ట్ షాపులు మూసివేస్తానని మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం




**-ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్..**

**ఇల్లంతకుంట మే 18 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారుడు ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో ప్రస్తుతం ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అధికారం లోని రాగానే వెంటనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విచ్చలవిడిగా ఉన్నటువంటి మద్యం దుకాణాలు (బెల్ట్ షాపులు) మూసివేస్తానని హామీ ఇచ్చి పేద ప్రజల ఓట్లు దండుకొని చివరికి అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోకుండా ప్రజలను మోసం చేస్తున్నారు బెల్ట్ షాప్ లు అరికట్టడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనదన్నారు.గ్రామాల్లో మద్యం దుకాణాలు విచ్చలవిడిగా ఉండటం తో కూలి పనులు చేసుకుంటూ కష్టపడి సంపాదించిన డబ్బులు కుటుంబాల అవసరం కోసం ఉపయోగించకుండా మద్యం కొరకు ఖర్చులు చేస్తు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.రాజకీయ పార్టీలకు అతీతంగా అందరినీ ఏకం చేసి,గ్రామాల్లో మద్యం దుకాణాలు బంద్ చేసేంతవరకు ఉద్యమ కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి హరీష్ రావు,మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి



**నార్సింగి మే 18(మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో చిన్న శంకరంపేట మండలం మదూర్ సొసైటీ మాజీ చైర్మన్,మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షురాలు కీర్తిశేషులు తిగుళ్ల విజయలక్ష్మి బాబు దంపతుల కూతురు వివాహానికి మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు,మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ చిన్న శంకరం పేట మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, రైతు బంధు మండల అధ్యక్షుడు లక్ష్మ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, అజయ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ చిన్న శంకరం పేట నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**-ఆర్మీ జవాన్ అనిల్ ను సన్మానించిన కేంద్రమంత్రి..**

**ఇల్లంతకుంట మే 18 (మన వార్త ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామంలో ఆదివారం రోజున జరిగిన బీజేపీ నాయకులు నవీన్-శ్రీలేక (పూజ) వివాహా కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.అనంతరం స్థానిక బీజేపీ నాయకులు,కార్యకర్తలతో ముచ్చటించారు ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన అంతటి అనిల్ ఆర్మీ జవాన్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైనిక సత్తా ప్రపంచానికి తెలియజేశారన్నారు ఆపరేషన్ సిందూర్ దాని వ్యూహాత్మక లక్ష్యాలను అధిగమించి ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయడం,సైనిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడం,నిరోధాన్ని పునరుద్ధరించడం అనేది కొత్త జాతీయ భద్రతా సిద్ధాంతాన్ని ఆవిష్కరించడమేనన్నారు పాకిస్తాన్ ఎయిర్ బేస్‌లపై బ్రహ్మోస్ క్షిపణుల వర్షంతో భీతిల్లిన పాక్ మూడు రోజుల్లోనే కాళ్లబేరానికి వచ్చిందన్నారు.గత పదేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగిందని ప్రస్తుత కేటాయింపులు మొత్తం కేంద్ర బడ్జెట్‌లో 13.45 శాతం వాటాను కలిగి ఉన్నాయని పేర్కొన్నారు'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశం మొత్తం ఏకమై ప్రశంసలు తెలియజేశారన్నారు.భారత రక్షణ రంగానికి మరింత ఊతమిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ,మండల అధ్యక్షులు భూమల్ల అనిల్,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్ అన్నాళదాస్ వేణు,మ్యాకల మల్లేశం,బాల్ రెడ్డి,బత్తిని సాయగౌడ్,పినకాసి అనిల్,చిమ్మనిగొట్టు శ్రీనివాస్,పండుగ నరేష్,వజ్జెపల్లి శ్రీకాంత్,బత్తిని స్వామి,గుంటి మహేష్ కట్నపల్లి రవీందర్,పల్లె సాయిప్రసాద్,సామ సంతోష్,చింతలపల్లి రవీందర్ రెడ్డి తో పాటు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి



**-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..**
న్యామతపూర్ గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకొని దైవచింతన అలవాటు చేసుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం కడ్తాల మండలంలోని న్యామతాపూర్ గ్రామంలో స్థలదాత రవీందర్ రెడ్డి తల్లిదండ్రులు న్యామతాపూర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి లక్ష్మమ్మ, మోహన్ రెడ్డి ల జ్ఞాపకార్థం గ్రామంలో మాత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లు హాజరయ్యారు. మాత పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు స్నేహ భావంతో మెలుగుతారని ఆయన అన్నారు. గ్రామాలలో నిర్వహించే ప్రతి పండుగలను ప్రతి ఒక్కరూ పాల్గొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకుంటూ అనాదిగా వచ్చే ఆచార వ్యవహారాలు పాటిస్తూ ప్రత్యేకంగా పూజలు చేస్తుంటారని గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామంలో నిర్వహించే బొడ్రాయి పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పండుగ కోసం యాటలు, నైవేద్యాలు ఆనవాయితీగా చేసే పూజ కార్యక్రమాలు ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. మాత పెద్దమ్మ గుడి నిర్మాణానికి రూ 6, లక్షలు విరాళంగా అందజేసిన గుడి దాత మహేష్ ను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పలువురు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్, రావిచెడు మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, ఆలయ ధర్మకర్త పద్మ రాములు, కడ్తాల్ బి.ఆర్.ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు ఇర్షాద్, నాయకులు సురేష్, వెంకటేష్, రాములు, అదేవిధంగా ముదిరాజ్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొత్తూర్ గ్రామంలో కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



**ఇల్లంతకుంట మే 18 (మన వార్త ప్రతినిధి)బీ**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు గ్రామంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ఆదివారం రోజున కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్ ను పోత్తూరు గ్రామ ప్రజలు,ఇల్లంతకుంట మండల బిజెపి నాయకులు స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి,ఉపాధ్యక్షులు గుంటి మహేష్,బీజేవైఎం అధ్యక్షులు వజ్జె పల్లి శ్రీకాంత్,భూతు అధ్యక్షులు చక్రాల కార్తీక్,మామిడి రాములు,బండారి శ్రీనివాస్,ఆనంద రెడ్డి పోత్తూరు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర గుంతను పూడ్చిన పరశరాములు...



**జమ్మికుంట, మే 18( మన వార్త ప్రతినిధి):**
ప్రమాదకరంగా తయారైన గుంతను మండల కాంగ్రెస్ పార్టీ అయక్షుడు ఆదివారం పుడ్పించారు.జమ్మికుంట మండలం చిన్న కోమటిపల్లి గ్రామ శివారు ప్రధాన రహదారిలో గుంత ఏర్పడి ప్రమాదకర%శీ% గా తయార్తై పలు ప్రమాదాలు సైతం జరిగాయి.కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు పరశురామ్ స్పందించి ప్రమాదకర గుంతలో మొరం మట్టి తో పుడ్పించారు.సందర్భంగా గ్రామ ప్రజలు, వాహనదారులు పలువురు అభినందించారు.

## కులం కన్నా-గుణం గొప్పది




**-మతం కన్నా మానవత్వం గొప్పది అంటున్నా కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్..**

**-తూడి లచ్చన్న రమ వదిన పెళ్లిరోజు సందర్భంగా గొప్ప మనసుతో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన మెట్ల పైన అరటి పండ్ల పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్...**

**వేములవాడ మే 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగు డు ఓదెల నరేష్ ఆదివారం రోజున తూడి లచ్చన్న వారి సతీమణి రమ పెళ్లిరోజు సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో అర్చన ఛేహించి పూజలు ఛేహించి తదనంతరం రాజన్న మెట్ల పైన దాదాపు 40 మందికి లచ్చన్న మీద ప్రేమాభిమానంతో ఆదివారం అరటిపండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ రోజు లచ్చన్న పెళ్లి రోజు సందర్భంగా చాలా సంతోషంగా అనిపిస్తుందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్ కోరుతున్నాడు.తూడి లచ్చన్న కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని భగవంతుడు రాజరాజేశ్వర స్వామి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని వికలాంగుడు ఓదెల నరేష్ కోరుతున్నారు.

## భైరవం ట్రైలర్ లో హైలైట్స్




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కలిసి నటిస్తున్న ప్రతిష్టాత్మక మూవీ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధా మోహన్ నిర్మిస్తున్నారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.వారాహి ఆలయం చుట్టూ తిరిగే భైరవం కథ...యాక్షన్ అంశాలతో సాగే ఈ కమర్షియల్ మూవీ ట్రైలర్ అదిరిపోయేలా ఉంది. ఓ రకంగా చెప్పాలంటే గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ట్రైలర్‌ని గమనిస్తే ఆ గ్రామస్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక అయిన పవిత్ర వారాహి ఆలయం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. రాష్ట్ర ఎండోన్‌మెంట్ మంత్రికి ఆ ఆలయం భూములపై కన్నేస్తాడు.వాటిని వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగించాలనే ప్రయత్నం చేస్తాడు. ఈ క్రమంలో గ్రామ శాంతి భంగం అవుతుంది. అప్పుడు ముగ్గురు స్నేహితులు బెల్లంకొండ, నారా రోహిత్, మంచు మనోజ్ కలసి, ఆలయాన్ని, దాని వారసత్వాన్ని రక్షించేందుకు బలంగా నిలబడతారు. వారి మధ్య ఉన్న బంధం, ధైర్యం గ్రామ ప్రజలకు ఆశను నింపుతుంది.భైరవం ట్రైలర్ లో హైలైట్స్...కమర్షియల్ వాల్యూస్ తో కూడిన కథను దర్శకుడు విజయ్ కనకమేడల ఎగ్జైటింగ్‌గా, ఇంపాక్ట్ ఫుల్ గా ప్రెజెంట్ చేశారు. తొలి షాట్ నుండి చివరి ఫ్రేమ్ వరకు సినిమాను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్రలో వెర్సటాలిటీ చూపించి అదరగొట్టారు,ముఖ్యంగా శివ తాండవం సీక్వెన్స్ , చివరిలో వచ్చే యాక్షన్ సన్నివేశంలో అద్భుతంగా కనిపించారు. మంచు మనోజ్ ఇంటెన్స్ క్యారెక్టర్ కట్టిపడేశారు. నారా రోహిత్ కూడా తన పాత్రను పవర్‌ఫుల్‌గా పోషించి ఆకట్టుకుంటారు. ఈ ముగ్గురు రెచ్చిపోయారు. వీరితోపాటు ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై పాత్రలు సైతం బలంగా కనిపిస్తున్నాయి. దీనికి శ్రీచరణ్ పాకాల బీజీఎం మరింత హైలైట్‌గా నిలిచింది.మొత్తంగా హరి కె వేదాంతం కెమెరా వర్క్ సినిమాకు విజువల్ గ్రాండ్‌నెస్ తీసుకొచ్చింది. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్, చిన్నా కె ప్రసాద్ ఎడిటింగ్ మరింత బలాన్ని ఇచ్చాయి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ పవర్‌ఫుల్‌గా ఆకట్టుకున్నాయి.శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పెన్ స్టూడియోస్ నిర్మాణ విలువలు ఉన్నంతగా వున్నాయి. దర్శకుడు కథ, సినిమాని తెరకెక్కించిన తీరు, యాక్షన్, ఎమోషనల్ సీన్లు, బెల్లంకొండ, నారా రోహిత్, మంచు మనోజ్‌ల నటన ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచాయి.

## అనంతారంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ఇల్లంతకుంట మే 18 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ పెద్దమ్మ దేవాలయం వద్ద ఆదివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.కరీంనగర్ కు చెందిన మెడికవర్ హాస్పిటల్ వారు ముదిరాజ్ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య శాఖ చైర్మన్ రామచంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఆస్పత్రి వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.దాదాపు గ్రామంలో నుండి 130 మందికి ఉచితంగా పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులను అందించామని మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది తెలిపారు.అనంతరం మెడికవర్ హాస్పిటల్ సిబ్బందికి ముదిరాజ్ సంక్షేమ సంఘం తరఫున చిరు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మత్స్య శాఖ చైర్మన్ రామచంద్రం మాట్లాడుతూ గ్రామంలో వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు గ్రామస్తులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డి కే మార్ట్ ప్రథమ వార్షికోత్సవం



**జమ్మికుంట, మే 18( మన వార్త ప్రతినిధి):**
డీ కే మార్ట్ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. బూర కర్ణాకర్ ధనలక్ష్మి దంపతులు సంవత్సరం క్రితం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో డీకే మార్ట్ ను ప్రారంభించారు.సంవత్సర కాలంగా హొల్సేల్ ధరలకే నాణ్యమైన సరుకులు అమ్మకాలు చేస్తున్నారు.పట్టనంతోపాటు వివిధ గ్రామాల ప్రజలు సరుకులను కొనుగోలు చేస్తున్నారు. డీకే మార్ట్ ప్రారంభించి సంవత్సరం పూర్తవడంతో ఆదివారం ప్రథమ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెసు పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు హాజరై కేక్ కట్ చేశారు.నాణ్యమైన మన్నిక గల సరుకులను సరసమైన ధరలకే ప్రజలకు అమ్ముతున్న%శీ%దుకు అభినందించారు.ఇంకా అభివృద్ధి చెందుతూ ప్రజలకు కావలసిన నిత్యవసర సరుకులను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డీకే మార్ట్ నిర్వాహకులు కరుణాకర్ మాట్లాడుతూ సరసమైన ధరలకే నాణ్యమైన నిత్యవసర సరుకులు మా మార్ట్ లభించునని,మరింతగా సరుకులను ప్రజలు అందుబాటులో వుంచుతానని తెలుపుతూ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదివరకటిలాగానే ఇప్పుడు కూడా మా డీకే మార్ట్ ను సందర్శించి నిత్యవసర సరుకులను కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు, నాయకులు,అభిమానులు,వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## 'వార్ 2ః మూవీ టీజర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదల




ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న 'వార్ 2ః మూవీ టీజర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదల కాబోతుంది.చాలా కాలం నుండి ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ కోసం ఎన్టీఆర్ అభిమానులు ఎదురు చూస్తూ ఉన్నారు. కానీ మేకర్స్ దాచి పెడుతూ వచ్చారు. షూటింగ్ కార్యక్రమాలు పూర్తి అయ్యి నెల రోజులైంది. ఈ నెల రోజుల్లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ లో ఫుల్ బిజీ గా ఉన్నారు మేకర్స్. అందుకే టీజర్ కట్ పై ఎలాంటి అప్డేట్ ఇవ్వలేకపోయారు. కానీ ఇప్పుడు అన్నీ సిద్ధంగా ఉండడం తో స్వయంగా హృతిక్ రోషన్ అధికారికంగా తన ట్విట్టర్ అకౌంట్ నుండి ఈ విషయాన్ని తెలియజేసాడు. 'నీ పుట్టినరోజుకి నేను ఇచ్చే బహుమతిని నువ్వు కలలో కూడా ఊహించలేవు' అంటూ హృతిక్ రోషన్ ఒక డైలాగ్ చెప్తాడు.దానికి ఎన్టీఆర్ కౌంటర్ ఇస్తూ 'రిటర్న్ గిఫ్ట్ కోసం సిద్ధంగా ఉండు బ్రదర్' అని డైలాగ్ కొడుతాడు. టీజర్ లో కూడా ఇదే తరహా డైలాగ్ ఉంటుందని విశ్వసనీయ వర్గాల నుండి అందుతున్న సమాచారం. ఇందులో ఎన్టీఆర్ నెగటివ్ షేడ్స్ ఉన్న క్యారక్టర్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే అది పూర్తి స్థాయి నెగటివ్ క్యారక్టరా?, లేకపోతే మధ్యలో ఏదైనా ట్విస్ట్ ఉందా అనేది చూడాలి. ఎందుకంటే ఎన్టీఆర్ క్యారక్టర్ పై ఈ స్పై యూనివర్స్ నుండి ఒక ప్రత్యేకమైన సినిమా కూడా వస్తుందట. అంటే ఆయన స్పై యూనివర్స్ మొత్తానికి విలన్ గా నటించబోతున్నాడా?, లేకపోతే క్యారక్టర్ లో వివిధ కోణాలు ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది. ఎన్టీఆర్ కి మాత్రం చాలా కాలం తర్వాత ఒక పవర్ ఫుల్ క్యారక్టర్ పడినట్టు స్పష్టంగా తెలుస్తుంది. ఎల్లుండి విడుదల అవ్వబోయే టీజర్ తోనే అందరికీ ఒక క్లారిటీ వచ్చేస్తుంది. ఇకపోతే ఈ చిత్రం లో హీరోయిన్ గా కియారా అద్వానీ నటించింది. పెళ్ళికి ముందే ఈమె ఈ సినిమాని ఒప్పుకున్నది. ఇది ఇలా ఉండగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా, ప్రశాంత్ నీల్ మూవీ కి సంబంధించిన అప్డేట్ వస్తుందని అభిమానులు చాలా ఆశపడ్డారు. కానీ వార్ 2 చిత్రం ఆగస్టు 14 న విడుదల అవుతున్న ఈ నేపథ్యం లో అభిమానుల ఫోకస్ వైపు వెళ్లకూడదని, ఆ చిత్ర యూనిట్ 'వార్ 2' కోసం కొన్ని రోజులు మా అప్డేట్స్ ని ఆపేస్తున్నాము అంటూ ఒక ప్రకటన చేసింది. దీనిపై అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కానీ కొంతమంది మాత్రం ఈ సినిమా అప్డేట్ కూడా వచ్చి ఉండుంటే బాగుండేది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం, త్వరలోనే మూడవ షెడ్యూల్ ని మొదలు పెట్టుకోనుంది.